

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

సూర్య 19వ వసంతంలోకి

శుక్రవారం 21 నవంబర్ 2025 7 పేజీలు




# ఆత్మహత్యలకు అసలు కారణాలు ఏంటి ?

## - మరణాలపై గోప్యత పాటిస్తున్నారా ?

## - వడ్డీ వ్యాపారులే సూత్రధారులనీ అంతర్గత విశ్లేషణ



<u>సూర్య వేల్పూర్</u>

వేల్పూర్ మండలంలోని ఈ ఆరు నెలల కాలం నుండి ఎక్కువ సంఖ్యలో ఆత్మహత్యలు జరగటం విస్మయానికి గుర్తిస్తుంది. ఒక్కో గ్రామంలో ఒక్కో వింత కథ మరణించిన వ్యక్తి వెనుక ఏదో విషాద గాధ చేసిన అప్పులను తీర్చలేకపోవడమా లేదా అప్పు ఇచ్చిన వ్యక్తులు ఒత్తిడి చేయడం వలన మరణిస్తున్నారని విషయం గోప్యత పాటిస్తున్నారని అర్థమవుతుంది. గ్రామాల్లోని వడ్డీ వ్యాపారం విచ్చలవిడిగా సాగుతుంది. మూడు రూపాయల నుండి 8 రూపాయల వడ్డీ వరకు ముక్కు పిండి వసూలు చేయడంతో తీసుకున్న వ్యక్తులు ఎక్కడ పరువు పోతుందనే ఉద్దేశంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కొంతమందికి ఈ వడ్డీ వ్యాపారుల బెదిరింపుల వల్ల ఆత్మహత్యలు కాకుండా బ్రెయిన్ స్ట్రోక్ తో కూడా మరణిస్తున్నట్లు విశ్లేషకులు అంచనా వేశారు. రాజకీయ పలుకుబడి ఉండి పదిమందిని వెంట వేసుకొని అప్పు తీసుకున్న ఇంటి వద్దకు వచ్చి నానా అంగము సృష్టించడం పరిపాటిగా మారిన తరుణంలో ఈ విషయంపై దృష్టి సారించిన పోలీస్ శాఖ ఇప్పుడు అంతర్మాదంలో పడింది .ఎటువంటి లైసెన్సు లేకుండానే వడ్డీ వ్యాపారాలు కొనసాగుతూ వస్తున్నాయి.

2లో

## అప్పుల్లో ఉన్న..

# అభివృద్ధి ఆగదు

### - హామీలన్నీ నెరవేరుస్తాం - సంక్షేమ కార్యక్రమాలు ఆగవు

### - రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

<u>సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి</u>

కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుల్లో ఉన్న గాని పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం కామారెడ్డి పట్టణంలోని ఇందిరా గాంధీ స్టేడియాన్ని 9 కోట్ల రూపాయలతో ఇండోర్ స్టేడియంలో మార్పు పనులకు శంకుస్థాపన చేశారు. వృద్ధాశ్రమానికి 153 కోట్ల కేటాయించగా 96 లక్షల పనులు ప్రారంభో త్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సితక్క మాట్లాడుతూ. మహిళా సంక్షేమం కోసం మహిళలకు ఉచిత (మిగతా 2లో)



## స్థానిక సంస్థల ఎన్నికలను

# సమర్థవంతంగా నిర్వహించాలి

### - రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

<u>సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి</u>

2లో






# సమాచార హక్కు బోర్డు ఏర్పాటు



సూర్య నిజామాబాద్ కామారెడ్డి

సూర్య 19వ వసంతంలోకి

వ్యవసాయ శాఖలో

సమాచార హక్కు చట్టం నిర్లక్ష్యం

### - రాజంపేట రైతు వేదికలో అధికారుల స్పందన..

2లో

<u>సూర్య రాజంపేట</u>

సూర్య ఎఫెక్ట్



# ఆత్మహత్యలకు అసలు కారణాలు ఏంటి ?

**సూర్య వేల్పూర్**

అదేవిధంగా గ్రామాల్లో చిట్టీల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతూ ముందుకు సాగుతున్నాయి. ఈ విషయంపై పోలీస్ శాఖ దృష్టి సారించి వడ్డీ వ్యాపారస్తుల నడ్డి విరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పు ముట్టుకుంటే నిప్పు అనే నానుడి నిజమవుతుంది. ఆత్మహత్య చేసుకున్న వాళ్ళలో 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు వాళ్ళు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. అప్పు చేసిన వ్యక్తికి అప్పు ఇచ్చిన వ్యక్తి వడ్డీకి తిరిగి వడ్డీ రాయడంతో ఎవరికి చెప్పుకోలేక మనస్థాపంతో తనకు తానే మనోవేదన గుర్రై ఆత్మహత్య వైపు మొగ్గుచూపుతు న్నారు. గ్రామాల్లో సాధారణంగా మర్యాదగా ఉన్నవారికి డబ్బులు ఇవ్వడం సాధారణమైన విషయమైనప్పటికిని ఇప్పుడు డబ్బు అడుగుతూనే ఫైనాన్స్ వడ్డీ చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు. అంతేకాకుండా అప్పు తీసుకున్న వ్యక్తి యొక్క భూములను రిజిస్ట్రేషన్లు చేసుకొని అప్పు చెల్లించినప్పటికీని కూడా అట్టి భూమిని స్వాధీనం చేసుకోవడం ఇంటి వద్దకు వచ్చి బెదిరించడం పరిపాటిగా మారింది. అలాగే అప్పు తీసుకున్న వ్యక్తి కి గ్యారెంటర్ గా ఉన్న వ్యక్తుల పై అప్పు ఇచ్చిన వారు మీరే కట్టాలని ఒత్తిడి చేయడంతో గ్యారెంటర్ ఉన్నవారు కూడా ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఈ విషయంపై మేమెందుకు కట్టాలని గ్యారెంటర్ ప్రశ్నించగా నువ్వు కట్టనట్లయితే నీ భూమిని కూడా కబ్జా చేసుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. వీరిపై చర్యలు తీసుకోవడానికి పోలీస్ శాఖకు సరైన ఆధారాలను లభించకపోవడం వడ్డీ వ్యాపా స్తులకు కలిసి వస్తుంది. ప్రామిసరీ నోట్లు చెక్కులు బాండ్ పేపర్లు పూరించకుండానే సంతకాలు తీసుకోవడంతో అప్పు తీసుకున్న వ్యక్తి ఇబ్బందులు కావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. దీనిపైన సంబంధిత శాఖలు దృష్టి సారించి ఐటి దాడులు చేయడం పర్మిషన్స్ లేని ఫైనాన్సులను మూత చేయడం రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో మార్పులను చేయడం అనేవి చేసినట్లయితే ఈ మరణాల సంఖ్యను తగ్గించవచ్చు అని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవైపు దాడులు జరిగిన మరోపక్క ఫైనాన్షియరూ ల ఆగడాలు శృతిమించుచున్నాయి. ఒక్కో వ్యక్తి పది లక్షల రూపాయలు నాలుగు రూపాయల వడ్డీకి తీసుకుంటే తీసుకున్న పది లక్షల రూపాయలకు నాలుగు రేట్లు చెల్లించినప్పటికీ ఇంకా బాకిపడి ఉన్నారని అప్పు తీసుకున్న వ్యక్తి కుటుంబ సభ్యులను వేధించడంతో కుటుంబం మొత్తం మానసిక వేదన గురవుతుంది. ఇప్పుడు రిజిస్ట్రేషన్లు చేసుకొని డబ్బులు ఇవ్వడం సాధారణమైన విషయం అని ఫైనాన్షియరూ రిజిస్టర్ చేసుకున్న భూములను వారి కబ్జాలోకి తీసుకొని పంటలను పండించుకుంటూ ఏడాది నాటికి తీసుకునే డబ్బు చెల్లించకపోతే అట్టి భూమిని స్వాధీనం చేసుకొని యజమానులు అవుతున్నారు. అంక్సాపూర్ పడగల్ వేల్పూర్ పచ్చల నడుకుడ మోతే తదితర గ్రామాలలో అంతర్గతంగా ఈ దంద కొనసాగడం పరిపాటిగా మారింది. వడ్డీ వ్యాపారులకు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా లభిస్తున్నాయని బాధితులు వాపోతున్నారు. ఫైనాన్స్ చేసే వారిపై ఆత్మహత్య ప్రేరేపణ స్థాయిలో కేసులు చేసినట్లయితే కొద్ది మేరకు ఈ ఒత్తిడి తగ్గించిన వారవుతారని అభిప్రాయపడుతున్నారు. అప్పు తీసుకున్న వ్యక్తి చెల్లించినట్లయితే ఏడాది నాటికి గ్రామంలో ఎటువంటి నియమనిబంధన లేకుండా చట్టాన్ని ఉల్లంఘించి సమావేశం నిర్వహించి అప్పు తీసుకున్న వ్యక్తి యొక్క భూములు ఇండ్లను వేలం వేస్తూ కుటుంబ సభ్యులను రోడ్డుకిడిస్తున్నారు. ఏదిఏమైనా ఈ ఫైనాన్షియరూ ల ఆగడాలను అరికట్టాల్సిన బాధ్యత అటు పోలీస్ శాఖ ఇటు రెవెన్యూ శాఖ సమన్వయపరచుకొని ముందుకు వెళ్ళినట్లయితే ఈ ఆత్మహత్యలను నియంత్రించిన వారమై బాధిత కుటుంబాలకు అండగా ఉన్నవారము అవుతామని అనేది ప్రజల అభిప్రాయం.

# అప్పుల్లో ఉన్న ..అభివృద్ధి ఆగదు..

**(మొదటి పేజీ తరువాయి)**

బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడం, మహిళలను ఆర్థికంగా సాధికార పరచడానికి వివిధ వ్యాపార అవకాశాలు (పవర్ క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్, సోలార్ ప్లాంట్లు) కల్పించడం వంటి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను అందిస్తున్నామని పేర్కొన్నారు.రైతుల సంక్షేమానికి , రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ హామీని అమలు చేసాము గత ప్రభుత్వ హయాంలో పెరిగిన యూరియా ధరలను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు.గ్రామీణ అభివృద్ధి కొరకు మౌలిక సదుపాయాలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశువుల కొట్టాలు, కంపోస్ట్ గుంతలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సీసీ రోడ్లు వంటి సుమారు రూ. 2,750 కోట్ల విలువైన పనులను ప్రారంభిస్తున్నట్టు ఆమె ప్రకటించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ...మైనార్టీల సంక్షేమానికి మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్య వైద్య ఆరోగ్యానికి దోమకొండ లోని 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్చడం జరిగిందన్నారు.కొత్త రోడ్ల నిర్మాణం, విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గానికి ఒక 25 ఎకరాల్లో మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాలు చేపట్టామన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు వ్యవసాయ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల కేటాయించామని తెలిపారు.కామారెడ్డి కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి చెందిందని గడిచిన 10 సంవత్సరాల్లో కామారెడ్డి పట్టణం చాలా వెనుక పడ్డదన్నారు.మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మంచినీటి కొరత లేకుండా 200 కోట్లతో ఇంటింటికి నల్ల రాబోయే 20 సంవత్సరాల్లో నీటి కొరత లేకుండా చేస్తున్నామన్నారు. ప్రాణహిత చేవెళ్ల పనులు ప్రారంభించామని గుర్తు చేశారు. కామారెడ్డి ఇందిరా గాంధీ స్టేడియాన్ని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నామని రాబోయే రోజుల్లో కామారెడ్డి పట్టణాన్ని, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమాచార హక్కు బోర్డు ఏర్పాటు

## - రాజంపేట రైతు వేదికలో అధికారుల స్పందన..

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో సమాచార హక్కు చట్టం (RTI) అమలులో వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై సూర్య దినపత్రికలో ఈ నెల 13వ తేదీ ప్రచురితమైన


సూర్య నిజామాబాద్ కామారెడ్డి
సూర్య 19వ వసంతంలోకి
వ్యవసాయ శాఖలో
సమాచార హక్కు చట్టం నిర్లక్ష్యం

కథనం పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. ప్రజా సమస్యలను ప్రశ్నించే హక్కులో భాగమైన RTI చట్టం గ్రామీణ స్థాయిలో అమలు కావడం లేదన్న స్థానిక రైతుల ఆందోళనను వెల్లడిస్తూ వచ్చిన ఆ వార్తపై అధికారులు వెంటనే స్పందించారు. దాంతో గురువారం నాడు రైతు వేదిక వద్ద స్పష్టంగా కనిపించే ప్రదేశంలో సమాచార హక్కు చట్ట బోర్డును ఏర్పాటు చేసి, ప్రజలకు తెలియజేయాల్సిన ప్రాథమిక సమాచారాన్ని అందుబాటులో ఉంచారు. రాజంపేటలోని రైతు వేదిక చాలా కాలంగా రైతుల సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, వ్యవసాయ శాఖ కార్యకలాపాలకు కేంద్రంగా ఉండడంతో ఇక్కడ %=×% సమాచార బోర్డు లేకపోవడం రైతుల్లో అసంతృప్తిని కలిగించింది. పలు నెలలుగా




రైతులు తమ సమస్యలు, పంటల వివరాలు, రబీ%–%ఖరీఫ్ సీజన్లకు సంబంధించిన సూచనలు, ఇన్పుట్ సబ్సిడీల జాబితాలు, విత్తనాల కేటాయింపుల వివరాలు, ఎరువుల సరఫరా లెక్కలపై సమాచారం తీసుకోవాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలియజేస్తూ వచ్చిన గళం, మీడియా ద్వారా బయటపడడంతో జిల్లా స్థాయి అధికారులు దీన్ని అత్యంత గంభీరంగా తీసుకున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, పంచాయతీరాజ్ కమిషనర్ సృజన, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితాపై అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తో కలిసి కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి కలెక్టరేట్ నుండి వీ.సీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందనితెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో గ్రామ గ్రామపంచాయతీలు, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

**- ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్**

వీ.సీ అనంతరం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నోడల్ అధికారులతో సమావేశం అయ్యారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికలను సాఫీగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ విధులు బాధ్యతతో కూడుకుని ఉన్నందున ఎంతో అప్రమత్తంగా పని చేయాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని హితవు పలికారు. ఏవైనా సందేహాలు ఉంటే పై స్థాయి అధికారులను సంప్రదించి ముందుగానే నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణలో పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదని సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, డీఈఓ అశోక్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# పేపర్స్ లేని వాహనాలు..... దొరికినవి210! దొరకని బండ్లు ఎన్నో...?

**- ఒక్క బతుకమ్మ కుంటలోనే 210 వాహనాలు!**

**- కామారెడ్డి మొత్తం లో పేపర్ లేనివి ఎన్ని ఉండాలి?**

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి పట్టణం అటు రైల్వే ఇటు నేషనల్ హైవే, అదే కాకుండా మహారాష్ట్ర తోని ఎక్కువ సంబంధాలు, మరియు కర్ణాటక తో పాటు ఇతర రాష్ట్రాలకు రవాణా వ్యవస్థలో ఒక కేంద్ర బిందువుగా ఉన్నటువంటి కామారెడ్డి పట్టణం....ఎప్పుడు వార్తల్లో ఏదో ఒక వార్తతో అందరికీ తలలో నాలుక లాగా మెదులుతూనే ఉంటుంది. ఇది ఏ ఒక్క రంగంలోనే కాదు అన్ని రంగాల్లో కూడా కామారెడ్డి తలమానికంగానే ఉంటుంది. ఇప్పుడు దీనికి తోడు ప్రస్తుతం పేపర్స్ లేని వాహనాలు కామారెడ్డిలో కార్డెన్ సెర్చ్ లో ఇప్పటివరకు చాలా దొరికినవి పలు సందర్భాల్లో, ప్రస్తుతం గురువారం రోజున ఉదయాన్నే బతుకమ్మ కుంటలో కమ్యూనిటీ ప్రోగ్రాం లో భాగంగా ఏఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో టౌన్ సిఐ నరహరి రూరల్ సిఐ తో పాటు 203 మంది పోలీస్ బందోబస్తు తో నిర్వహించినటువంటి కమ్యూనిటీ ప్రోగ్రాం లో 210 వాహనాలు పేపర్స్ లేనివి సీజ్ చేయడం జరిగింది. మరి ఒక బతుకమ్మ కుంటలోనే 210 లభిస్తే మిగతా కామారెడ్డిలో మొత్తం ఎన్ని బండ్లు ఉండొచ్చు అని పట్టణవాసులు ఆలోచిస్తున్నారు.

# సహకార ఉద్యమానికి పునాది వేసిన మహనీయుడు నెహ్రూ

**- వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో చైర్మన్ కుంట రమేష్ రెడ్డి వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సహకార ఉద్యమానికి పునాది వేసిన తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ అని సహకార బ్యాంక్ చైర్మన్ కుంట రమేష్ రెడ్డి కొనియాడారు. ఈ మేరకు గురువారం నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో 72 వ అఖిల భారత సహకార వారోత్సవముల ముగింపు సమావేశం జరిగింది. బ్యాంక్ అధ్యక్షులు కుంట రమేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కుంట రమేష్ రెడ్డి మాట్లాడుతూ సహకార ఉద్యమానికి పునాది వేసిన భారత తొలి ప్రధానమంత్రి




పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ని ప్రత్యేకంగా స్మరించారు. భారతదేశంలో సహకార భావనను బలపరచడంలో, గ్రామీణ అభివృద్ధి-రైతుల శ్రేయస్సు కోసం సహకారం అనే శక్తిని ప్రజల్లో స్థాపించడంలో నెహ్రూ పాత్ర అపారమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి సహకార వ్యవస్థ బలప డ్డప్పుడే సాధ్యమవుతుందని నెహ్రూ దృక్పథం నేటికీ ప్రస్తావనీయం, ఆచరణీయం మని,సహకార ఉద్యమం వల్లనే గ్రామీణ స్థాయిలో ఆర్థిక స్వావలంబన పెరిగి, మన బ్యాంక్ కూడా అదే తత్వంతో ప్రజలకు సేవలందిస్తూ ముందుకు సాగాలని పిలుపుని చ్చారు, ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చంద్రశేఖర్ రెడ్డి ,లింగయ్య ,ఆనంద్ , ఉన్నతాధికారులు లింబాద్రి , శ్రీధర్ రెడ్డి , సుమమాల , సహాయ జనరల్ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన

**సూర్య కామారెడ్డి టౌన్**



ఈరోజు జెడ్పిహెచ్ఎస్ ధర్మారావు పేట్ పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులకు యూఎస్ఏ కు చెందిన బ్రింగ్ బ్యాక్ ద బీట్ స్వచ్ఛంద సంస్థ మరియు తెలంగా ణకు చెందిన హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో సి పి ఆర్ పై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి కృష్ణకర్ రావు మాట్లాడుతూ వ్యక్తులు ఆకస్మిక గుండెపోటుకు గురైనప్పుడు లేదా కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు లేదా కరెంటు షాక్ వంటి ప్రమాదాలు జరిగినప్పుడు గుండెను మళ్లీ పనిచేసేలా సిపిఆర్ చేయడం వలన వ్యక్తులు రక్షించబడతారని తెలిపారు సుమారు 80 శాతం వ్యక్తులు సిపిఆర్ చేయకపోవడం వలన మరణానికి దగ్గరవుతు న్నారని తెలిపారు సిపిఆర్ పై అవగాహన పెంచుకోవడం వలన చనిపో యిన వ్యక్తులను మళ్లీ బ్రతికించే అవకాశం ఉంటుందని తెలిపారు అదే విధంగా తదనంతరం విద్యార్థులకు సిపిఆర్ పై ప్రాక్టికల్స్ నిర్వహించడం జరిగింది ప్రతి విద్యార్థి సిపిఆర్ ఎలా చేయాలో చేసి చూపడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్ దయానంద్ రాజు స్వామి శ్రీనివాస్ సుగుణ చిన్నయ్య విజయశ్రీ అన్వర్ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వహణ తీరును పరిశీలించిన అధికారులు

**- నాసిరకం సరుకులను వాడితే కఠిన చర్యలు**

**- ఆహార భద్రత అధికారిణి సునీత**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



విస్తృత తనిఖీలలో భాగంగా జిల్లాలోని ఎడ్పల్లి మండలంలో ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యా హ్న భోజన పనితీరును పరిశీలించారు. జిల్లా ఆహార భద్రత అధికారిణి సునీత ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. గురువారం జిల్లా ఆహార భద్రత అధికారిణి టి.సునీత, ఆహార భద్రత అధికారిణి జి.నవిత ఎడ్పల్లి మండ లం, జానకంపేటలోని ప్రధానమంత్రి జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ లలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. తనిఖీ సమయం లో, వంటవారికి సరైన పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తప్పని సరిగా ముడి పదార్థాల కొనుగోలు బిల్లులను కలిగి ఉండాలనీ మధ్యాహ్నం భోజన ఏజెన్సీ వారికి సూచనలు ఇచ్చారు.. నాసి రకము ముడిపదార్థాలను ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మధ్యాహ్న భోజనఏజెన్సీ ని హెచ్చరించారు.

## రైల్వే గేటును ఢీకొట్టి వెళ్లిన వాహనదారుడిపై కేసు

**సూర్య బోధన్**



బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం ఉదయం రాయలసీమ ఎక్స్‌ప్రెస్ నిజామా బాద్ నుండి బోధన్ వస్తున్న సమయంలో రైల్వే సిబ్బంది గేటు వేశారు. ఓ వాహనదారుడు ఆపకుండా గేటు కింద నుంచి వెళ్లడంతో గేటు డ్యామేజ్ అయ్యింది. గేటు మ్యాన్ రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. రైల్వే సిఐ సుబ్బారెడ్డి రైల్వే గేటును పరిశీలించారు. గేటు డ్యామేజ్ అవ్వడానికి కారకుడైన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు వెల్లడిరచారు.

## పోలీసులతో దురుసుగా ప్రవర్తించిన ముగ్గురిపై కేసు

**-అరెస్ట్, రిమాండ్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




వాహనాల తనిఖీ సందర్భంగా పోలీసులతో దురుసుగా ప్రవర్తించిన ముగ్గు రిపై కేసు నమోదు చేసినట్లు నందిపేట్ ఎస్ హెచ్ ఓ శ్యామ్ రాజ్ తెలిపారు. అరెస్టు చేసిన ముగ్గురిని రిమాండ్ కు తరలించినట్లు వెల్లడిం చారు. దీనికి సంబంధించిన వివరాలను నందిపేట ఎస్ హెచ్ ఓ శ్యామ్ రాజ్ గురువారం వివరించారు. నందిపేట్ పోలీసులు నందిపేట్ నుండి షాపూర్ వెళ్లే రోడ్డు వద్ద బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. అదే సమయంలో షాపూర్ వైపు నుండి హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ పై వస్తున్న బండిని ఆపి బండి డ్రైవ్ చేస్తున్న పోశెట్టి అనే వ్యక్తిని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు. వాహనం వెనకాల ఉన్న ఎర్రం పవన్ అనే వ్యక్తి పోలీసులతో దురుసుగా ప్రవర్తించి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ట్యాబ్, డిడి మిషన్ ను కానిస్టేబుల్ విజయ్ మొబైల్ ఫోన్ లాక్కొని వాటిని డ్యామేజ్ చేసి పోలీసు వారితో వాగ్వివాదానికి దిగినట్లు తెలిపారు. దీంతో ఎర్రం పవన్ తో పాటు మరో ఇద్దరు నందిపేటకు చెందిన ఎర్రం చరణ్, ఎర్రం కిరణ్ అనే వ్యక్తులు పోలీసు వారితో దురు సుగా ప్రవర్తించి పోలీసు వారితో గొడవపడి వారి విధులకు ఆటంక పరిచినట్లు నందిపేట్ రెండవ ఎస్ ఐ రామ్ ఫిర్యాదు మేరకు నందిపేట్ ఎస్హెచ్ఓ శ్యామ్ రాజ్ కేసు నమోదు చేసి పోలీసులతో దురుసుగా ప్రవర్తిం చిన ముగ్గురు వ్యక్తులను రిమాండ్ చేసినట్లు తెలిపారు.. ఎవరైనా పోలీసు విధులకు ఆటంకపరచిన వారిపై చట్టరీత్యా చర్య లు తీసుకుంటామని ఎస్హెచ్ఓ హెచ్చరించారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి ఉత్తమ ప్రతిభా పురస్కారం

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా పరిధిలో సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు సేవలు అందించడం, అభివృద్ధిలో ఉత్తమ ప్రతిభ చాటిన సందర్భంగా రాష్ట్ర సహకార యూనిట్ వారు సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను ఉత్తమ ప్రతిబా పుర స్కారానికి ఎంపిక చేశారు. గురువారం హైదరాబాద్ నగరంలోని రాష్ట్ర సహకార యూనిట్ కార్యాలయంలో 72వ అఖిల భారత ముగింపు సహకార వారోత్సవాలను పురస్కరించుకుని ఉత్తమ ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అల్లె జనార్ధన్,సంఘ సీఈవో బస్వంతరావు లు ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. మెమెంటోలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. నల్గొండ డిసిసిబి చైర్మన్,టీఎస్ ఆగ్రోస్ చైర్మన్ బాలరాజు చేతుల మీదుగా ప్రతిభ పురస్కారం స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లాస్థాయి చైర్మన్లు సహకార ప్రజాప్రతినిధులు, ప్రముఖులు తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యకరమైన జీవితం కోసం యోగా అవసరం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం ప్రత్యేక యోగా శిక్షణ శిబిరాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ రఘు తెలిపారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు ప్రశాంత్-సంధ్యలు విద్యార్థులకు యోగాసనాలు నేర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా వల్ల విద్యార్థులు ఆరోగ్యంతో పాటు శారీరకంగా దృఢంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కిషన్, ఉపన్యాసకులు వెంకటేశం,చంద్రపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా మోహిని ఖాద్రి జన్మదిన వేడుకలు

**సూర్య,లింగంపేట్**




లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయ వాది మోహిని ఖాద్రి జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలోని కదిరి ఫామ్ హౌస్ లో అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకుడు మహమ్మద్ వాహబ్ మాట్లా డుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి మండల ప్రజల అభిమానాన్ని గెలుచుకున్న మోహిని ఖాద్రి జన్మదిన వేడుకలను అభిమానులు,మైనార్టీ యువకుల మధ్య నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.అతనిని అతని కుటుంబ సభ్యులను అల్లా సల్లంగా చూడాలన్నారు.అనంతరం మండల ప్రజలకు అన్న దాన కార్యక్రమం ఏర్పాటు చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.మైనార్టీ నాయకులు మోహిద్, నహీం,షాదుల్లా,గులాం,యూసుఫ్, నాయకులు నారా గౌడ్,జొన్నల రాజు,శంకర్ గౌడ్,నగేష్,అట్టెం శ్రీను, సుప్పాల రాజు,గుండ బాల్ కిషన్,శేఖర్, మైనార్టీ యువకులు,మోహిని ఖాద్రి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీ శనీశ్వరా వైద్యనాథ ముక్తి క్షేత్రం....!

**-కార్తీక అమావాస్య రోజున ప్రత్యేక పూజలు**

**- అన్న ప్రసాద వితరణ**

**సూర్య కామారెడ్డి టౌన్**



వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవ రం ఆంజనేయ శర్మ సారథ్యంలో కామారెడ్డి పట్టణంలో హౌసింగ్ బోర్డ్ కాలనీకి ఆనుకొని ఉన్నటు వంటి ఎస్ ఆర్ గార్డెన్ వెనుక భాగంలో ప్రముఖ శ్రీ శనీశ్వర వైద్యనాథ ముక్తి క్షేత్రం వెలసింది. గత ఆరు నెలలుగా పనులు కొనసాగు తున్నాయి , దాతలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విరాళాలు అంద జేస్తున్నారు, త్వరలోనే దేవాలయం పూర్తి అయి పున ప్రతిష్ట జరగును ంది. ఈ యొక్క క్షేత్రం ప్రారంభం నుండి ప్రతి అమావాస్య రోజున అన్న దాన కార్యక్రమం కొనసాగిస్తున్నారు.అదేవిధంగా కార్తీకమాసం లో అమా వాస్య రోజున భక్తులు భారీ సంఖ్యలో రావడం ప్రత్యేక పూజలు చేయడం , దీనికి తోడు ఆలయ కమిటీ సభ్యుల చేయూతతో ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని, అదేవిధంగా ప్రతి శనివారం రోజున, ఆదివారం రోజున ప్రత్యేకంగా అమావాస్య రోజున, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ పురోహితులు ఫణి శర్మ, అరవింద్ శర్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అధికం లింగాగౌడ్ అధ్యక్షులు నిమ్మల రవీందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు ఐత బాలకిషన్, పాత లక్ష్మీ రాజం , ప్రధాన కార్యదర్శి నవబోతు శ్రీనివాస్, కోశాధికారి యాద అనిల్ కుమార్ మరియు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ యొక్క క్షేత్రం దిన దినాభివృద్ధి చెంది రానున్న రోజుల్లో శనిసింగాపూర్ ను తలపిస్తుంది అని గంగవరపు ఆంజనేయ శర్మ కొనియాడారు.

# పోలీసుల అదుపులో బీఎంబీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ చైన్ సిస్టం నిందితుడు

**- మోసపూరిత ప్రకటనలకు ప్రజలు ఆకర్షితులు కావద్దు - పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచన**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మాయమాటలతో నమ్మించి మోసం చేసిన బీఎంబీ మార్కెటింగ్ లెవెల్ సిస్టం నిందితున్ని అదుపులోకి తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. మోసపూరిత ప్రకటనలకు ఆకర్షితులై మోసపోవద్దని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన తోకల బక్కన్న పోలీస్ స్టేషన్ లో అక్టోబర్ 13వ తేదీన కోటగల్లీలోని కెనరా బ్యాంకు పక్కకు ఉన్నటువంటి బీఎంబీ కంపెనీ చూసి అక్కడికి వెళ్ళగా నిందితుడైన చంద్రశేఖర ప్రసాద్ నన్ను పిలువగా ఫిర్యాది అతనిని కలిసి అతని ద్వారా లిమల్టీ లెవెల్ మార్కెటింగ్ చైన్ సిస్టం బీఎంబీ కంపెనీ గురించి తెలుసుకొవడం జరిగిందని తెలిపారు.అది ఇంగ్లాండు దేశంకు చెందినదని, దాంట్లో పెట్టుబడి పెట్టి కంపెనీ యాడ్స్ కి రేటింగ్ ఇవ్వడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందవచ్చని, అలాగే వివిధ రకాలైన గృహ ఉపకరణాలు, సెల్ ఫోన్లు కూడా పొందవచ్చునని ఫిర్యాదిని మోసపూరిత మాటల ద్వారా నమ్మించగా ఫిర్యాదుదారుడు నిందితుడైన చంద్రశేఖర ప్రసాద్ మాటలు నమ్మి మోసపోయాడ న్నారు.నిందితుడు పంపిన లింకు ద్వారా తన ఫోన్లో బీఎంబీ కంపెనీకి సంబంధించిన ఆప్ ను ఇన్స్టాల్ చేసుకుని అందులో జాయిన్ అయి, సుమారు రూ : 84,398 రూపాయలను వేరువేరు లెవెల్స్ లలో విడతల వారీగా, నిందితుడు ఫోన్లో పంపినటువంటి లింకుల ద్వారా, కంపెనీ యాప్లో ఫోన్ పే ద్వారా నిందితుడు పంపినటువంటి లింకులలో పెట్టుబడి పెట్టి నిందితుడు చెప్పిన మాయ మాటలకు ఆకర్షితుడై తన రక్తసంబంధీకుల తరపున, తనకు తెలిసిన వారి తరపున కూడా కొంత మొత్తంలో నగదును కంపెనీ ఆప్ లో పెట్టుబడి పెట్టించడం జరిగిందన్నారు., అతని కంపెనీ వాలెట్ అకౌంట్ లో జమ అయినటువంటి ఫేక్ ఎమౌంటును విత్డ్రా చేయడానికి ప్రయత్నించడం జరిగిందన్నారు., అమౌంట్ విత్డ్రా కాలేదని తాను మోసపోయానని తెలుసుకొని, పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. నిందితుడు సుమారు 22 మందిని మోసం చేసినట్లు తెలిసిందని సిపి తెలిపారు. బీఎంబీ కంపెనీ పెట్టుబడులు పెట్టి సుమారు 750



మంది వరకు మోసపోయినట్లుగా తెలిసిందన్నారు . బాధితులు బీఎంబీ కంపెనీలో పెట్టుబడి పెట్టినటువంటి డబ్బుల విలువ సుమారు కోటి నుండి కోటిన్నర వరకు ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు . ప్రస్తుతం బీఎంబీ కంపెనీకి చెందినటువంటి యాప్ పనిచేయటం లేదన్నారు.. కంపెనీ పంపిన లింకులన్నీ కూడా చైనా బేస్డ్ లింకులని ఆ లింకుల ద్వారా పంపినటువంటి కోటి నుండి కోటినర రూపాయలు చైనా బేస్డ్ లింకులకు డైవర్ట్ అయినట్లు తెలిసిందన్నారు. ఎవ్వరు కూడా ఇలాంటి మోసపూరితమైన టువంటి మల్టీ లెవెలింగ్ మార్కెటింగ్ చైన్ సిస్టంలో తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో లాభాలను పొందాలని ఉద్దేశంతో పెట్టుబడులు పెట్టకూడదని, మోసపోకూడదు ఇలాంటి ఎరవేసి మభ్యపెట్టి మోసపూరిత మాటలు చెప్పి ఆకర్షణ చేసేటువంటి వ్యక్తుల గురించి తమ ఏరియాలోని పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని ,పోలీస్ కమిషనర్ సూచించారు.

## కోటి దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ధిరామేశ్వర ఆలయంలో గురువారం రాత్రి నిర్వహించిన కోటి దీపోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ హాజరై దీపాలను వెలిగించారు. అంతకు ముందు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపారాధన వల్ల భక్తి భావం పెంపొందుతుందని, కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ లింబాద్రి, వైస్ చైర్మన్ అందే దయాకర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**సూర్య- నవీపేట్**



నల్గొండ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి నెట్ బాల్ అండర్ 17 పోటీలకు మండలంలో గల జన్నేపల్లి ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న డి. భవాని, మండల కేంద్రంలో గల లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి వి. వర్షిత్ ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి సక్కి అశోక్ తెలిపారు. ఈనెల 21 నుంచి 23 వరకు నల్గొండ జిల్లా అనుముల మండలం హలియా గ్రామంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు డాక్టర్ అరవింద్. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, రాజు, లక్ష్మి తదితరులు గురువారం అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ. రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి క్రీడలకు ఎంపికై తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## మాలవత్ పూర్ణ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో పర్యటించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కామారెడ్డి జిల్లాలో పర్యటించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా పర్యటనలో భాగంగా సిరికొండ మండలం పాకాల జిల్లా పర్యటనలో భాగంగాగ్రామంలో భారత పర్వతారోహకురాలు మాలవత్ పూర్ణ గారి తండ్రి మాలవత్ దేవిదాస్ ఇటీవల మరణించటంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.మంత్రి సీతక్క , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపాతి రెడ్డి ఆమె వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలావత్ పూర్ణ ఇంటర్ పేద కుటుంబమని కింది స్థాయి నుంచి అంచలంచెలుగా ఉన్నత శిఖరాలకు ఎదిగిన కుటుంబమని ఆ కుటుం బంలో మలవత్పూర్ణ తండ్రి మరణంతో కుటుంబంలో విషాదం నెలకొంది అన్నారు. మల్లావాత్ పూర్ణకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా అండదండలుగా నిలుస్తుందని అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి సీతక్క ధైర్యం చెప్పి ఓదార్చారు. ఆమె వెంట అధికారులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సీతారా కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం

**సూర్య బోధన్**




బోధన్ మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ పోషణ, సంక్షేమ చట్టం, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, సైబర్ నేరాలపై సీనియర్ న్యాయవాది సిహెచ్ హనుమంతరావు వివరించారు. ఫేక్ కాల్స్ వస్తే వ్యక్తిగత వివరాలు ఇవ్వకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. న్యాయ సహాయ కేంద్రం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పేదలు, వృద్ధులు, మహిళలు, వికలాంగులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని కమ్యూనిటి కో ఆర్డినేటర్ పద్మాసింగ్ తెలిపారు.

## 108 అంబులెన్స్ ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ప్రోగ్రాం మేనేజర్

**సూర్య కమ్మర్ పల్లి**




నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండల కేంద్రంలో అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించే 108 అంబులెన్స్ ను 108కి సంబంధించిన ఉన్నత అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ,నిర్మల్ జిల్లా ల ప్రోగ్రాం మేనేజర్ రామలింగేశ్వర రెడ్డి గారు రికార్డులు తనిఖీ చేశారు,వాహనంలో ఉన్న మందులు,వైద్య పరికరా లు వాటియొక్క స్థితిగతులు కనుక్కున్నారు, వాటి యొక్క నిల్వలు చూసి రికార్డులు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన అత్యవసర పరిస్థితుల్లో అత్యవసర సేవలు అందించేందుకు సిబ్బంది ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని, గర్భిణులను ప్రసవ సమయంలో ఆసు పత్రికి అంబులెన్స్ లోనే తరలించేలా క్షేత్ర స్థాయి వైద్య సిబ్బందితో కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల మన్నాలు పొందాలని సిబ్బందికి సూచించారు,అలాగే రికార్డులు పరిశీలించి సిబ్బంది పనితీరును అభినందించారు.,సిబ్బంది ఈఎంటి విజయ్ కుమార్,,పైలట్ శ్రీనివాస్ ఉన్నారు

## ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, భీమా యోజన చెక్కు పంపిణి

**సూర్య వేల్పూర్**



మహిళా సంఘంలో సభ్యురాలుగా ఉన్న తోట గంగామని గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో చనిపోయారు. తోట గంగామని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా కలిగి ఉందని ఇట్టి విషయం సిఎఫ్ఎల్ కౌన్సిలర్ బ్యాంకు మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి బ్యాంకులో తోట గంగామణి ఇన్సూరెన్స్ డబ్బులకు దరఖాస్తు చేయగా రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ మంజూరు అయిందని తెలిపారు. మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును ఆమె కుమారుడు తోట రుత్విక్ కి అందజేశారు. సందర్భంగా బ్యాంకు సిబ్బంది మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష భీమ యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకాలలో ప్రతి ఒక్కరు చేరి లబ్ధి పొందాలని సూచించారు ఈ కార్యక్ర మంలో బ్యాంకు సిబ్బంది సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ సిహెచ్ వినోద్ డి సుధాకర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం హైదరాబాదులోని ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు పోల్కంపేట్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్య దర్శి,తలారి యాదగిరి, కమ్మరి సాయిలు మ్యాజిక్ విలేజ్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ కార్యకర్తలు లంబడి తుకారం,బాసు దుర్గ ప్రసాద్, నిమ్మ తోట సత్తయ్య ఉన్నారు.ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు మనగిరి నాగరాజు, పోల్కంపేట్ గ్రామ అధ్యక్షుడు తలారి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మాసుల కృష్ణమూర్తి, చాకలి రమేష్ లు పాల్గొన్నారు.

## మద్యం సేవించి డయల్ 100 కు ఫోన్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

**సూర్య బాల్కొండ / మెండోరా**



మెండోర గ్రామానికి చెందిన సందేశ్ బాబు అనే వ్యక్తి మద్యం సేవించి పోలీసు ఎమర్జెన్సీ నంబర్ డయల్ 100కు అనవసరంగా ఫోన్ చేశాడు. దీని ద్వారా అత్యవసర సేవలకు కేటాయించిన సమయాన్ని వృధా చేశాడు. దీనిపై స్పందించిన మెండోర పోలీస్ స్టేషన్ అధికారులు, సందేశ్ బాబుపై కేసు నమోదు చేసి,ఆర్మూర్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు.విచారణ అనంతరం మేజిస్ట్రేట్ డయల్ 100 దుర్వినియో గాన్ని తీవ్రంగా పరిగణించి, అతనికి 4 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువడించినట్లు మెండోరా ఎస్సై సుహాసిని గురువారం తెలిపారు. డయల్ 100 అనేది నిజమైన అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాధితులకు తక్షణ సహాయం అందించడానికి ఏర్పాటు చేసిన సేవ అని స్పష్టం చేశారు. ఎవరైనా పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ అయిన డయల్ 100ను టైంపాస్ కోసం లేదా అనవసరంగా మిస్ యూస్ చేసినట్లయితే,వారిపై తప్పకుండా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సుహాసిని సూచించారు.

# హైకోర్టు స్టేతో బాధ్యతలు చేపట్టిన చైర్మన్

## - కోర్టు నిర్ణయం అధికార పార్టీకి చెంపపెట్టు - చైర్మన్ అబ్బన్న

**సూర్య- నవీపేట్**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 2020 ఫిబ్రవరిలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత ఫిబ్రవరి 15న ప్రాథమిక వ్యవసాయ సహకార పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టాయి. ఈ పాలకవర్గ పదవి కాలం గత ఫిబ్రవరితో ముగిసింది. సెక్షన్ 32 (7)(%ఖ%) ప్రకారం వారికి సంబంధించిన పదవి కాలం పూర్తయిన తేదీ నుండి 6 నెలల పాటు పొడిగించారు. ఈ పొడిగించిన పదవి కాలం సైతం ఆగస్టు 14తో ముగిసింది. కొత్త రెవెన్యూ మండలాలు, జిల్లాల ప్రకారం పిఎసిఎస్ ఎస్ మరియు డిసిసిబి ల పునర్వ్యస్థీ కరణ పెండి ంగ్ లో ఉన్నందున వాటికి ఎన్నికల నిర్వహిం చడం సాధ్యపడదు కాబట్టి నవీపేట్ కో-ఆపరేటివ్ బ్యాంకు పరిధిలో గల నవీపేట్ మండలం నవీపేట్, నాగేపూర్, బినోల. రెంజల్ మండలం రెంజల్, నీల. ఎడపల్లి మండలం జానకంపేట. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కొనసాగుతుండగా వీటిలో నుండి నాగేపూర్ జానకంపేట్ పాలకవర్గాల పదవీ కాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిన విషయం విధితమే. కాగా అందులో భాగ ంగా చెల్లింపుల విషయంలో బకాయి పడి నష్టా ల్లో ఉన్న సొసైటీలను డిఫల్ట్ సొసైటీల పేరిట పాలకవర్గాల కొనసాగింపును రద్దు చేసింది. కొన సాగింపు ఉత్తర్వులు ఇవ్వకపోవ డంతో జిల్లాకు చెందిన 25 మంది చైర్మన్ లు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో గత సెప్టెంబర్ 22న హైకోర్టు అందరితో పాటు ఈ 25 మందిని కొనసాగించాలని ఆర్డర్ ఇచ్చి 6 నెలలు పదవిలో కొనసాగించాలని స్టే ఇచ్చింది. ఈ 25 మంది చైర్మన్లు హైకోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ కాపిని పట్టుకొని ప్రభుత్వ ఆదేశాల కొరకు దాదాపు నెల రోజులు నిరీక్షిం చిన స్పందించక పోవడంతో మళ్లీ ప్రభుత్వం పై కంటోన్మెంట్ ఆఫ్ కోర్టు కింద హైకోర్టును ఆశ్ర యించి తమకు న్యాయం చేయాలని కోరడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు ఈ నెల 17న ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించడంతో బుధవారం ప్రభుత్వం కొనసాగింపు ఉత్తర్వులు జారీ చేయడంతో గురు వారం నవీపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా న్యాలకంటి అబ్బన్న బాధ్యత లు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సెప్టెంబర్ 22న పాలకవర్గాలను కొనసాగించాలని హైకోర్టు ఆర్డర్ ఇచ్చినప్పటికీ, ఎన్నికల కోడ్ తదితర కారణాలతో రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేస్తూ వచ్చిందని అన్నారు. రాజకీయ కోణంతో కొన్ని సొసైటీ పాలక వర్గాలను రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటి దని అన్నారు. గతంలో లాగే రైతుల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, సాయిబాబా, గణేష్, గంగన్న గోపి తదితరులు పాల్గొన్నారు.

---

### డాక్టర్ అరుణ్ ఆధ్వర్యంలో

## గురువారం సోమవారం, భవిత సెంటర్ లో ఫిజియోథెరపీ

**ఐ ఈ అర్ పి, ద్యాగల. వెంకటేష్ ..!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి భవిత సెంటర్ లో గురువారం ఫిజియోథెరపీ సెంటర్లో 8 మంది విద్యార్థులకు ఫిజియో థెరపీ నిర్వహించినట్లు ఐ ఈ ఆర్ పి, ధ్యాగల వెంకటేష్ తెలిపారు గురువారం సూర్య మేజర్ న్యూస్ తో ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపీ, క్యాంపు కు 8మంది పిల్లలకు ఫిజియోథెరపీ సేవలను అందించామని తెలిపారు, భవిత సెంటర్లో డాక్టర్ అరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఫిజియోథెరపిస్ట్ ద్వారా దివ్యాంగ పిల్లలలో ఎదుగుదల వుంటుందని అన్నారు, అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడుతూ భవిత సెంటర్ లో ఒక్క సంవత్సరం నుండి 18 సంవత్సరాల వరకు పిల్లలకు పెద్దలకు ప్రతి సోమవారం , గురువారం ఉచిత ఫిజియో థెరపీ క్యాంపును భవిత సెంటర్లో నిర్వహిస్తారని తెలిపారు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించినారు. 8 మంది శారీరక దివ్యాంగులకు గురువారం ఫిజియోథెరపీ చేయడం జరిగిందనీ తెలిపారు. ఎల్లారెడ్డిలో మండల పరిషత్ కార్యాలయం ప్రక్కన ఏర్పాటు చేసిన భవిత సెంటర్లో ప్రతి గురువారం, తోపాటు సోమవారం వారంలో రెండు రోజులు విజయదెరపీ చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు చిన్నపిల్లల నుండి 18 సంవత్సరాల యువతి యువ కులకు ఫిజియోథెరపీ నిర్వహిస్తారని ఎవరైనా చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో ఉన్న అంగవైకల్యం కలిగిన వారిని ఈ భవిత సెంటర్ తీసుకు వచ్చి ఉచి తంగా ఫిజియోథెరపీ చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్ర మంలో డాక్టర్ అరుణ్ . ఐ ఈ అర్ పి , ద్యాగల వెంకటేశం సి జి వి శ్రీమతి పద్మ దివ్యంగా పిల్లలు పాల్గొన్నారు.

### 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతే

## స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**- మంత్రికి బీసీ సంఘాల వినతి**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగ రక్షణ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థలు నిర్వహించాలని 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ప్రతినిధులు కోరారు. గురువారం కామారెడ్డికి వచ్చిన ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. 42 శాతం రిజర్వేషన్ కల్పించిన అనంతరమే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ నేతలు పాప శివరాములు, నీల నాగరాజు,లక్ష్మణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

---

## రైతును రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**- రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశాం**

**- సన్నధాన్యానికి బోనస్ చెల్లిస్తున్నాం - త్వరలో రైతు భరోసా**

**- పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**

**సూర్య- బిక్కనూర్**



రైతులను రాజులుగా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో నూతనంగా 92 లక్షల 80 వేల రూపాయలతో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్, పలు అభివృద్ధి పనులకు ఆమె భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని, వరి ధాన్యానికి 500 బోనస్ చెల్లించడం జరుగుతుందని, పెట్టుబడి సహాయం కింద రైతులకు ఎకరానికి సంవత్సరానికి 12,000 చొప్పున చెల్లిస్తున్నామన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధి పనులలో భాగంగా 11 వ్యాపార సముదాయాలను నిర్మించడం జరుగుతుందని,మీటింగ్ హాల్, టాయిలెట్స్ నిర్మాణానికి నిధులు విడుదల చేసినట్లు ఆమె చెప్పారు. అనంతరం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని, రైతులు పండించే ప్రతీ పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ వారికి అండగా నిలుస్తుందని ఆన్నారు.వ్యవసాయం బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, అందుకే మార్కెట్ యార్డుల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షట్కర్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, టిపిసిసి జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, అధికారులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



---

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

**-125 క్వింటల్లా పిడిఎఫ్ బియ్యం సీజ్**

**-వాహనం రిపేరు రావడం వల్లనే దొరికారు**

**సూర్య కామారెడ్డి టౌన్**



గురువారం రోజున కామారెడ్డి పట్టణంలో అక్రమంగా పిడిస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న టువంటి వాహనాన్ని పక్కా సమాచారంతో హైదరాబాద్ ఎన్ఫోర్స్మెంట్ టీమ్ కు తెలియడంతో వెంటనే అక్కడికి వెళ్లడంతో ఆ యొక్క పిడిఎస్ బియ్యంతో ఉన్న వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది . వివరాల్లోకి వెళ్తే సిరిసిల్ల నుండి నిజామాబాద్ వైపు వెళుతున్నటువంటి వ్యాను రిపేర్ రావడంతో నిజాంసాగర్ చౌరస్తాలో రిపేరు కోసం రాగ, పక్క సమాచారంతో ఎన్ఫోర్స్మెంట్ ఓ ఎస్ డి శ్రీధర్ రెడ్డి , డీఎస్పీ శేఖర్ రెడ్డి , ఆగి ఉన్న వ్యానును పరిశీలించి , 125 క్వింటాల పిడిఎస్ బియ్యం తరలిస్తున్నటువంటి వ్యానును సీజ్ చేసి డిఎల్ఓ కి సరెండర్ చేసి కేసు నమోదు చేసి ఇద్దరు వ్యక్తులను అలీం , నరేష్ లను అరెస్టు చేశారు, ఈ దాడిలో ఎస్సై శ్రీనివాస్ సుదర్శన్, స్థానిక ఎస్సై మురళి సివిల్ సప్లై డిటి కిష్టయ్య పాల్గొన్నారు.

## వందేమాతరం గేయాన్ని ఆలపించిన బిజెపి నాయకులు

**- స్వాతంత్రోద్యమ స్ఫూర్తి వందేమాతరం - 150 ఏళ్లు పూర్తి**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భ ంగా గురువారం భారతీయ జనతా పార్టీ నాగిరెడ్డి పేట్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రం గోపాల్ పేట్ లోని జే ఎస్ యం ఆసుపత్రి వద్ద వందేమాతరం గేయాన్ని తెలంగాణ ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ఆలపించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని రచించి 2025 నవంబర్ నాటికి 150 సంవత్సరాలు పూర్తయ్యాయి అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తినిచ్చిన ఈ మహోన్నత గేయం యొక్క చారిత్రక నేపథ్యాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా ఉత్సవాలను నిర్వహిస్తుందన్నారు. వందేమాతరం కేవలం ఒక పాట కాదు, అది స్వాతంత్ర్య సమరయోధులకు ఒక శక్తివంతమైన నినాదంగా, పోరాట స్ఫూర్తి గా నిలిచిందని, ఈ నినాదం లక్షలాది భారతీయులను ఏకతాటిపైకి తెచ్చిందన్నారు. 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ ఈ గేయాన్ని భారతదేశ జాతీయ గీతంగా ఆమోదించిందని అన్నారు. ఈ విషయాన్ని గ్రామస్థాయిలో గ్రామ స్థాయిలో ప్రతిఒక్కరికీ తెలియజేయాలనేదే బిజెపి సంకల్పం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మన్న గారి రాజమోహన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల హన్మండ్లు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోపాల్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, నాయకులు నరేందర్ రెడ్డి, రాజు, విష్ణు, ప్రవీణ్, నందు, అనిల్ రెడ్డి, గోపాల్, గేయాన్ని ఆలపించిన బిజెపి నాయకులు సాయిలు, పాల్గొన్నారు.

## మీరు రైతులేనా..?

**-సీతక్కను అడ్డుకున్న రైతులు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనల్లో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క కు చేదు అనుభవం ఎదురైంది. కామారెడ్డి జిల్లాలోని భిక్కనూరులో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల్లో పాల్గొన్న అనంతరం నిజామాబాద్ జిల్లా సిరికొండలోని ఎవరెస్ట్ శిఖర అధిరోహిత మాలావత్ పూర్ణ ను పరామర్శించేందుకు వెళుతుండగా రామారెడ్డి మండల కేంద్రంలో ఆమెను అడ్డుకున్నారు. సన్న రకం వరి ధాన్యానికి బోనస్ డబ్బులు ఇవ్వాలని, సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు. దీంతో ఆగ్రహం చెందిన మంత్రి సీతక్క అసలు మీరు రైతులేనా.. అంటూ అసహనం వ్యక్తం చేస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# లక్షలాది రూపాయలతో బాలికలకు శిక్షణ.. భవితకు నిచ్చెన..!

**- కేజీబీవీల్లో స్కౌట్స్-గైడ్స్ త్వరలో యూనిట్ల ఏర్పాటుకు చర్యలు..!**

**సూర్య ఎల్లారెడ్డి**

ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లాల్లోని 19 కస్తూర్బాగాంధీ విద్యాలయాలను ఎంపిక చేసింది. ఈ పాఠశా లల్లో సుమారు 10 వేలకు పైగా విద్యార్థినిలు చదువుకుంటున్నారు. వీరిలో ఎంపిక చేసిన విద్యార్థినిలకు ప్రయోజనం చేకూరనుంది. త్వరలో స్కౌట్ మాస్టర్లకు శిక్షణ తర గతులు నిర్వహిస్తారు. అనం తరం కస్తూర్బా విద్యాలయాలలో యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఒక్కో కస్తూర్బా విద్యాలయం కు 24మంది చొప్పున.ఏర్పాటు చేశారు పాఠశాల స్థాయిలో 6 నుంచి 9 తరగతుల్లోని బాలికలను స్కౌట్స్ అండ్ గైడ్స్ కి తీసుకుంటారు. చురుకైన వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఒక్కో కస్తూర్బా విద్యాలయాలలో 24 మందితో యూనిట్ ఏర్పాటు చేయనున్నారు. యూనిట్లో చేరిన విద్యార్థినిలకు ప్రత్యేక ఏకరూప దుస్తులు అందిస్తారు. వారితో నిత్యం సాధన, కవాతు చేయిస్తారు, కామారెడ్డి జిల్లాలోని 19 కస్తూర్బా విద్యాలయాల్లో భాగంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎల్లారెడ్డి, లింగంపేట్,





నాగిరెడ్డిపేట్, రాజంపేట, రామారెడ్డి, తాడువాయి, తదితర కస్తూర్బా విద్యాలయాలలో ఒక్కో కస్తూర్బావిద్యాలయానికి రూ. 45 వేల చొప్పున ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారు ఇప్పటికే ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.వీటిని యూనిట్ల నిర్వహణకు వెచ్చించనున్నారు నిధులజి కార్యాచరణ ప్రారంభం కానుంది యూనిట్ల ఏర్పాటుకు ఆదేశాలు త్వరలో యూనిట్లు ఏర్పాటు చేస్తాం. ఇందు కోసం కార్యాచరణ ప్రారంభం కానుంది. నిర్వ హణకు ఒక్కో కేజీబీవీకి రూ.45 వేల చొప్పున మంజూరయ్యాయి. యూనిట్లో చేరే విద్యార్థు లకు కార్యక్రమాలు ఉపయుక్తంగా ఉంటాయి...!

**సుకన్య (జీఈసీఓ,) కామారెడ్డి. జిల్లా అధికారిని..!**

సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించను న్నామని.సామాజిక సేవకు స్ఫూర్తిని పెంపొందిస్తారు. దేశం, సమాజం పట్ల ప్రేమ, క్రమ శిక్షణ, సామాజిక బాధ్యత అల వడతాయి.నాయకత్వ లక్షణాలు, సొంతంగా నిర్ణయాలు తీసు కునే సామర్థ్యం పెరుగుతాయి.శారీరక శిక్షణ ద్వారా విద్యార్థినిలకు ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. వివిధ రకాల నైపుణ్యాలు పెంపొందుతాయి. స్నేహపూర్వకజి సంబంధాలు అలవడతాయి.శుభ్రత అలవాట్లను పెంపొందిస్తాయి. రాష్ట్ర, జాతీయ స్థాయిలో శిక్షణ శిబిరాలు నిర్వహి స్తారు. శిబిరాల్లో అత్యు న్నత పురస్కారం (గవర్నర్, రాష్ట్రపతి) అందుకున్న వారికి కేంద్ర ప్రభుత్వ రైల్వేస్ లోని కొన్ని విభాగాల్లో కొలువులకు ప్రాధాన్యం కల్పిస్తారు..!ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కౌట్స్ తో విద్యార్థినిలకు అనేక లాభాలు.స్పెషల్ ఆఫీసర్స్ వాసంతి, వీణ బాయి ఎల్లారెడ్డి లింగంపేట్ కస్తూర్బా విద్యాలయాల ప్రత్యేక అధికారినిలు వాసంతి, వీణ లు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం చాలా ఆనందకరమైన విషయం అని అన్నారు మాట్లాడుతూ విద్యార్థినులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ తో చాలా ప్రయోజనాలు ఉంటాయని సామాజిక సేవకు స్ఫూర్తిని పొందుతారని, దేశం సమాజం పట్ల ప్రేమ క్రమశిక్షణ సామాజిక బాధ్యత నేర్చుకుంటారని తెలిపారు నాయకత్వ లక్షణాలు సొంతంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతాయి శారీరక శిక్షణ ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుంది విద్యార్థినిల్లో వివిధ రకాల నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు.



# పట్టణంలోని బతుకమ్మ కుంట లో పోలీసుల కాడేన్ సెర్చ్

**- 235 వాహనాలు స్వాధీనం - 200 మంది సిబ్బందితో ఉదయం 4 గంటల నుండి తనిఖీలు**

**- ఎఎస్పీ చైతన్య రెడ్డి**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

:ప్రజల భద్రతకోరుకుంటూ శాంతి భద్రతలతో కూడిన సమాజాన్ని అంధించడానికి పోలీసు శాఖ నిరంతరం పనిచేస్తుంది. అందులో బాగముగానే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం వారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ పట్టణంలో గుర్తుతెలియని వ్యక్తులు, గుర్తుతెలియని వాహనాలను పెట్టుకొని సంచరిస్తున్నారని తెలిపారు, కామారెడ్డి %ూూూా% బి. చైతన్య రెడ్డి ఆద్వర్యములో ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం గురువారం ఉదయం 4 గంటల నుండి బతుకమ్మ కుంట కాలనీలో నిర్వహించారు. సుమారు 200 లకు పైగా సిబ్బందితో కామారెడ్డి పట్టణం బతుకమ్మ కుంట, టీచర్స్ కాలనీ, కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ లో మొత్తం



235 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 224 ద్విచక్రవాహనాలు ఉండగా, నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న 27 వాహనాలను సీజ్ చేశారు. రవాణా శాఖ నియమాలు ఉల్లంఘించిన 11 ఆటోలను తాత్కాలికంగా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి చైతన్య రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ ప్రతీ వాహనదారుడు విధిగా వాహనానికి సంబందించిన ధృవపత్రాలు కలిగి ఉండాలని అన్నారు, ప్రజలు గంజాయి, మాదకద్రవ్యాలు వంటి నిషేదిత పదార్థాలకు, అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు, యువత దూరంగా ఉండాలని సూచించారు. రౌడీషీట్లు, సస్పెక్ట్ షీటర్స్ పై నిరంతరం నిఘా ఉంచడం జరిగింది అని ప్రజలకు శాంతి భద్రతలతో కూడిన సమాజాన్ని అందించడానికి పోలీసు శాఖ అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. వాహనదారులు వాహనాలలో ప్రయాణించేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని తద్వారా రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చని సూచించారు. సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను గుర్తించి ఎక్కువ మొత్తములో ఏర్పాటకు ప్రజలందరూ ముందుకు రావాలని తెలిపారు. రాత్రి సమయాలలో రోడ్లపై అనవసరంగా తిరగరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ASP బి. చైతన్య రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి, కామారెడ్డి రూరల్, భిక్నూర్, సదాశివనగర్ ఇన్స్పెక్టర్స్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు నోట్ బుక్కుల వితరణ

**-17 సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేత - చకిలం ప్రవీణ్ కుమార్ తన తల్లి సుశీల జ్ఞాపకార్థంగా వితరణ**

**సూర్య, నాగిరెడ్డిపేట్**

మండలంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన చకిలం ప్రవీణ్ కుమార్, తన తల్లి చకిలం సుశీల, జ్ఞాపకార్థకంగా గురువారం మండలంలోని మాల్ తుమ్మెద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న 150 మంది విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, జామెంట్రీ బాక్స్, నోట్ బుక్ లను వితరణ చేశారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చకిలం ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ..గత 17 సంవత్సరాలుగా మండలంలోని అని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల



విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేస్తున్నానన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రతి ఏటా మండలంలోని ఒక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు, జామెంట్రీ బాక్సులు, విద్యార్థుల క్రీడా సామాగ్రి, పాఠశాలకు కావలసి న పలు రకాల సామాగ్రిని అందజేశామన్నారు. విద్యార్థులు కృషి పట్టుదలతో చదువుతూ పరీక్షలో విజయం సాధించి తల్లిదండ్రులకు పాఠశాలల కు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు వెంకట్ రాజు, ఉపాధ్యాయులు పరమేశ్వర్, దిగంబర్, జ్వాలా, నాగలక్ష్మి, మాధవి, మొయినుద్దీన్, మహిపాల్, రాధిక, నాయకులు మంత్రి ఆంజనేయులు, దుర్గేష్, వసీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క కాన్వాయ్ ని అడ్డుకున్న వారిపై కేసులు నమోదు

**- కామారెడ్డి పోలీసులు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో రాష్ట్ర పంచా యతీరాజ్ శాఖ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లాలో పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పంచా యతీరాజ్ & గ్రామీణాభి వృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ప్రభుత్వ కార్యక్రమాలలో భాగంగా గురువారం రోజున కామారెడ్డి జిల్లా పర్యటనకు విచ్చేశారు. అనంతరం సిరికొండ మండలం పాకల్ గ్రామంలో మాలవత్ పూర్ణ ని పరామర్శించడానికి బయలుదేరిన సందర్భంగా, రామారెడ్డి పట్టణంలోని అయోధ్య నగర్ వెంచర్ దగ్గర రాజరాజేశ్వరీ కిరాణం ముందు కొంతమంది BRS కార్యకర్తలు రైతుల ముసుగులో మంత్రి కాన్వాయ్ ముందుకు అకస్మాత్తుగా వచ్చి అడ్డుకున్నారు. దీంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉండగా, డ్రైవర్ చాకచక్యంగా బ్రేక్ వేయడంతో ప్రమాదం తప్పింది.డ్యూటీలో ఉన్న సంబంధిత పోలీసు అధికారి దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు, కాన్వాయ్‌ను అడ్డుకున్న క్రింది వ్యక్తులపై కేసు నమోదు చేయబడింది. పడిగల శ్రీనివాస్ నాయకుడు నారెడ్డి దశరథరెడ్డి మాజీ ఎంపీపీ పోసానిపేట్ కొత్తల గంగారం మాజీ సర్పంచ్ బాల్ దేవ్ రామారెడ్డి గ్రామ నివాసి త్యాగాల మహిపాల్ బి ఆర్ ఎస్ మండల నాయకుడు హనుమాన్ల రాజయ్య రామారెడ్డి గ్రామవాసి తదితరులపై పోలీసులు కేసు నమోదు చేసి వారిపై పళ్ళు సెక్షన్లు నమోదు చేసినట్లువారు తెలిపారు. వారు తెలిపారు.

# రెవెన్యూ లో సింగ్ ఇస్ కింగ్

**- ప్రభుత్వాలు మారిన పట్టువదలని అధికారి**
**- అధికార పార్టీ నాయకుల సహకారం**
**- 10 నెలలుగా డిప్యూటేషన్ పై కొనసాగింపు - ప్రజల్లో అసహనం**
**- ఫిర్యాదులు చేసిన చర్యలు శూన్యం**
**- అధికారి తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు!**

**సూర్య- నవీపేట్**



నవీపేట్ రెవెన్యూలో గత ఐదు సంవత్సరాలుగా సింగ్ ఇస్ కింగ్ ల ఓ సీనియర్ అధికారి, అధికార పార్టీ నాయకుల అండదండలతో వెలిగిపోతున్నారు. గతంలో బిఆర్ ఎస్ ప్రభుత్వ నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ నాయకుల అండదండలు ఉండడంతో తహసిల్దార్ కార్యాలయంలో పలు కీలక భూమి మార్పిడిలలో కీలకంగా వ్యవహరించారు. కొందరు అధికార పార్టీ ముఖ్య నాయకులకు అన్ని విధాలుగా సహకరిస్తూ మచ్చిక చేసుకోవడంలో ఆయన దిట్ట. దీంతో రెవెన్యూ కార్యా లయంలో ఎందరు ఎమ్మార్వోలు మారిన అతనే కింగ్ లా వ్యవహరించారు. ప్రభుత్వం మారిన తర్వాత ఆర్డీవో కార్యాలయానికి బదిలీ చేసిన ప్పటికీ కొందరు అధికార పార్టీ నాయకుల సహకారంతో డిప్యూటేషన్ పై యధా స్థానానికి వచ్చి ఇష్ట రాజ్యాంగా విధులు నిర్వహిస్తున్నాడని ఆరోప ణలు ఉన్నాయి. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి జిల్లా కేంద్రంలో విధులు నిర్వహించడానికి ఇష్ట పడతారు. కానీ డిప్యూటేషన్ పై జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో విధులు నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటని ప్రజ లు ప్రశ్నిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో రాత్రి 9 గంటల వరకు కార్యాలయ ంలో ఎందుకు ఉంటాడో తోటి అధికారులకు సైతం అంతు చిక్కని ప్రశ్న. ఇక్కడే గత నాలుగు సంవత్సరాలు విధులు నిర్వహించిన ఎందుకు మోజు తీరలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆయన తీరును ఉన్నత అధికారులు సైతం ప్రశ్ని ంచేందుకు సాహసం చేయారంటే అతని స్థాయిని అర్థం చేసు కోవచ్చు. అతని తీరుతో కార్యాలయానికి భూ సమస్యలపై వచ్చే రైతులు, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికార పార్టీ నాయ కులు పలుమార్లు ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ఒకరిద్దరు నాయకులు తప్పుదోవ పట్టించడంతో ఇప్పటికీ రెవిన్యూలో కింగ్ లా వివరిస్తున్నాడు అతని తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుండడంతో రానున్న ఎన్నికల్లో ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చే అవకాశాన్ని ఉందని కాంగ్రెస్ నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా మచ్చలేని నాయకుడిగా పేరున్న సుదర్శన్ రెడ్డి స్పందించి తన సొంత మండలంలో అధికార యంత్రాంగాన్ని గాడిలో పెట్టాలని ప్రజలు భావిస్తున్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య కమ్మర్ పల్లి**

ఇంటలిజెన్స్ (ఎస్.ఐ.ఆర్) సన్నాహక ప్రక్రియను పొరపాట్లకు తావులేకుండా పక్కాగా పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.కమ్మర్ పల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు.తహసీల్దార్,రెవెన్యూ సిబ్బందితో ఎస్.ఐ.ఆర్ సన్నాహక ప్రక్రియ అమలు,భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం కోసం చేపట్టిన చర్యలపై సమీక్ష జరిపారు.2002 ఓటరు జాబితాతో,ప్రస్తుత 2025 ఓటరు జాబితాను సరిపోల్చుతూ,ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత నమూనాలో వివరాలు రూపొందించారా అని పరిశీలించారు.నిర్దిష్ట గడువు లోపు ఎస్.ఐ.ఆర్ సన్నాహక ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.కాగా, భూభారతి,గ్రామ రెవెన్యూ సదస్సులలో వచ్చిన



దరఖాస్తులలో ఇంకనూ ఏవైనా అర్జీలు పెండింగ్ లో ఉంటే,వాటిని వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఆయా మాడ్యూల్స్ లో వచ్చిన దరఖాస్తులు ఎన్ని, సాదాబైనామా అర్జీలలో ఎన్ని ఆమోదం పొందాయి,ఎన్ని దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి,పీ.ఓ.టీ భూములకు సంబంధించిన దరఖాస్తులు ఎన్ని తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సాదాబైనామా దరఖాస్తులకు సంబంధించి అర్హులైన వారు ఉన్నట్లు గుర్తిస్తే, అలాంటి వారికి తగిన న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. చిన్నచిన్న కారణాల వల్ల దరఖాస్తులను రిజెక్ట్ చేయకూడదని, క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలన జరిపి అర్హులుగా నిర్ధారణ అయిన వారి దరఖాస్తులను ఆమోదించాలన్నారు. ఒకవేళ దరఖాస్తులను తిరస్కరిస్తే,అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని,అవి భూభారతి మార్గదర్శకాలకు లోబడి ఉండాలన్నారు.ఆమోదం పొందిన వాటితో పాటు తిరస్కరణకు గురైన సాదాబైనామా దరఖాస్తుల వివరాలను ఆన్లైన్ లో రెండు రోజులలోపు పూర్తి స్థాయిలో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పలు దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి తహసిల్దార్లు ప్రస్తావించిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేస్తూ,వాటిని ఏ మాడ్యుల్ లో పరిష్కరించవచ్చు అనే అంశాలపై అవగాహన కల్పించారు. కలెక్టర్ వెంట కమ్మర్ పల్లి తహసిల్దార్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# రూ,10 అధికంగా దోపిడీ చేస్తున్న దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యం

**- కార్మికులతో పోస్ట్ కార్డుల ఉద్యమం**

**సూర్య కమ్మర్ పల్లి**

దేశాయ్ బ్రదర్స్ యాజమాన్యం కార్మికులను చేస్తున్న ఆర్థిక దోపిడీ కి వ్యతిరేకంగా పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నిజామాబాదు రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్ వెల్లడించారు. కమ్మర్ పల్లి మండలం లో కార్మికులను నిలువు దోపిడీ చేస్తున్నా దేశాయి బ్రదర్స్ దోపిడీనీ అరికట్టాలనీ,దేశాయి బ్రదర్స్ బీడీకార్మికుల తో పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక శ్రమ దోపిడీ చేస్తూ ఒక్క కార్మికురాలు వద్ద ఒక 1000 బీడీలకు పది రూపాయల చొప్పున సుమారుగా 70 వేల మంది కార్మికుల పొట్ట కొడుతూ కోట్ల డబ్బులను దేశాయి కంపెనీ యాజమాన్యం దండుకుంటున్నారన్నారు. చట్ట వ్యతిరేకంగా కనీస వేతనాల చట్టాన్ని ఉల్లంఘిస్తూ, కనీస వేతనాల ఒప్పందన్ని కాలరాస్తూ బీడీ కార్మికులను



దోచుకోవడం సిగ్గుచేటు అన్నారు. లేబర్ అధికారుల ముందు వేతనాల ఒప్పందం అమలు పై సంతకం చేసి దొడ్డిదారిన, టేకేదారులను మధ్యవర్తులుగా పెట్టుకొని పది రూపాయలు చొప్పున ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు. టేకదారు కార్మికుల పక్షాన నిలబడాల్సింది పోయి యజమానియానికె వత్తాసు పలకడం పనికిమాలిన తనమన్నారు. ఇది తగదన్నట్లు పిటారా పేరుతో నాసిరకం తినుబండారాలను ఎలాంటి లైసెన్సులు లేకుండా దొడ్డిదారి నా కార్మికులకు అంటగడతు అటు ప్రభుత్వాన్ని ఇటు కార్మికులను మోసం చేస్తున్నారన్నారు. అనుమతి లేకుండా కార్మికులకు బలవంతన అంటగడుతున్నారన్నారు. వేయి భీడీలకు సరిపోయే నాణ్యమైన ఆకు, దారము, తంబాకు ఇవ్వకుండా కార్మికులను నిండా ఉంచుతున్నార న్నారు. దేశాయి బ్రదర్స్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పలు దపాలుగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ దేశాయి బ్రదర్స్ యాజమాన్యం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా తమ డిమాండ్స్ ను నెరవేర్చకుంటే మా పోరాటాలను తీవ్రం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కే రాజేశ్వర్,జిల్లా సహాయ కార్యదర్శి వి. సత్తెక్క, బీడీ కార్మికులు పి.శైలజ, ఎల్ ఉమ, ఎల్. సుమలత, ఎ మానస, డి బలవ్వ,ఎ.భూలక్ష్మి, అనసూయ,డి.లలిత,జి.లత, పి.పుష్ప,బి.అంజమ్మ,వి. విజయలక్ష్మి, ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**- రానున్న రోజుల్లో 15 వేల అంగన్వాడీ పోస్టుల భర్తీ చేస్తాం**

**- గ్రంథాలయాల ముగింపు ఉత్సవాల్లో రాష్ట్ర మంత్రి సీతక్క**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణలో 58వ గ్రంథాలయ వారోత్సవాల్ల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కార్ తెలంగాణలో గ్రంథాలయ వారోత్సవాల సమయంలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.బాలల నృత్య ప్రదర్శన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండగారాలు గ్రంథాలయాల్లో చదువుకున్న విద్యార్థులకు చాలా మట్టుకు ఉద్యోగాలు వచ్చాయి రాష్ట్ర ప్రభుత్వం 75 వేల ఉద్యోగాలు ఇచ్చాం అందులో ఎక్కువ శాతం గ్రంథాలయాల్లో చదువుకున్న వారికే వచ్చాయి.ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ గారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధికి నోచుకోలేక గ్రంథాలయాలు పాడుబడ్డ భవనాలుగా మారాయి .ఆనాడు కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గ్రంథాలయాల్లో వసతుల లేమి తీర్చాలని తన సొంత డబ్బులు కూడా ఇవ్వడం జరిగింది ఈరోజు ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గ్రంథాలయాలు మోడల్ గ్రంథాలయాలుగా మారాయి విద్యార్థులకు పుస్తకాల కొరత లేకుండా చూస్తామన్నారు.

# మంత్రి సీతక్క కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**-తూంపల్లి,పాకాల గ్రామాల మధ్య బ్రిడ్జి కొరకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



20 కోట్ల సి ఆర్ ఆర్ 2025-26 నిధులు మంజురు చేయాలనీ మంత్రి సీతక్క కు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి వినతిపత్రం అందజేశారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం 170 గ్రామపంచాయతీలు, ఏడు మండలాలు ఉన్నాయని, నిజామాబాద్ జిల్లాలో అతిపెద్ద విస్తీర్ణం, రోడ్లను కలిగి ఉందని అన్నారు. గరిష్టంగా ఎస్సీ మరియు ఎస్టీ నివాసాలు తండాలకు శాశ్వతం బి టీ రోడ్డు లేవని, సరైన రోడ్డు లేకపోవడంతో రవాణా చాలా ఇబ్బంది ఎదుర్కొంటుందని అన్నారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా గరిష్ట సంఖ్యలో మట్టి ఉపరితల రోడ్డు దెబ్బతిన్నాయని అన్నారు. అందుకోసం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సి ఆర్ ఆర్ 2025-26 గ్రాంట్ కింద పరిపాలన అనుమతి కోసం 15 పనుల కొరకు 20 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కూడిన పనులను చేయటానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్క కు కోరారు. మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి, త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## మహిళలను మరింత శక్తివంతంగా తయారు చేయడమే లక్ష్యం

**- మంత్రి సీతక్క**

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో ప్రజా పాలనలో భాగంగా మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న ఇందిరమ్మ చీరలను మహిళలకు బొట్టు పెట్టి మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోమొట్ట మొదటి సారిగా మండల కేంద్రంలో చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆమె తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల అభ్యున్నతినే లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి" కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ చీరలను అందించడం జరుగుతుందన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక,సామాజిక శ్రేయస్సు కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని,ప్రతి మహిళ ఆనందంగా పండుగలను జరుపుకునేందుకు ఇందిరమ్మ చీరల పంపిణీ వంటి కార్యక్రమాలు మరింత బలాన్ని ఇస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపి సురేష్ షట్కార్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,అదనపు కలెక్టర్ విక్టర్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ, గ్రంథాలయ ఛైర్మెన్ చంద్రకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాత రాజు, డిఆర్డిఓ సురేందర్, అదనపు డిఆర్డిఓ విజయలక్ష్మి,టిపిసిసి జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్. పట్టణ పార్టీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలను గమనించి రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని తాసిల్దార్ శ్రీకాంత్ కు సూచించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని బిల్లుల చెల్లింపు విషయమై జాప్యానికి తావు లేకుండా చూడాలని ఆదేశించారు.విద్యే ప్రజలకు వెలుగునిచ్చే దీపం - విద్యాదానం అన్నిటికంటే గొప్పది

## విద్యార్థుల భవిష్యత్తు కోసం స్కిల్ యూనివర్సిటీ

**- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




"విద్య సర్వరోగ నివారిణి ప్రతి సమస్యకు పరిష్కారం విద్యలోనే ఉంది" అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.తొర్లికొండ గ్రామ ఉపాధ్యాయుడు జెస్సు వినోద్ కుమార్ పదవీవిరమణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ ప్రజల మనసులు దోచుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ "అన్ని దానాల కెల్ల విద్యా ధానం గొప్పది. తల్లిదండ్రుల తర్వాత పిల్లల జీవితాలను మార్చేది గురువులే. ఉపాధ్యాయ వృత్తి ఒక మహోన్నతమైన సేవా యజ్ఞం" అని తెలిపారుఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు జెస్సువినోద్ దంపతులు, బిజెపి పార్టీ రాష్ట్ర నాయకుడు అల్జాపూర్ శ్రీనివాస్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, ముప్పగంగారెడ్డి , మాజీ డిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు జి. రాజేందర్, మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు జి చిన్నారెడ్డి, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి,పిఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులునాయకులు అంకం నరేష్, ముఖ్య వ్యాఖ్యాత పోలస రాములు, వివిధ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పలు పరామర్శలు...జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండ గ్రామం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వంశీ నాయనమ్మ మరణంతో, ఎమ్మెల్యే భూపతిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అలాగే మరణించిన ఒక కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్నీ పరామర్శించి,"కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది" అని హామీ ఇచ్చారు.